TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 10 బుధవారం, ఫిబ్రవరి 04, 2026 , పేజీలు - 6 వెల: 4/- manamahatinews.com

# అమెరికాతో వాణిజ్య ఒప్పందం

# ఈ శతాబ్దపు అతిపెద్ద డీల్

- ఎన్డీయే ఎంపీలతో సమావేశమైన ప్రదాని నరేంద్ర మోదీ
- అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందం గురించి వివరణ
- అమెరికా వస్తువులపై సున్నా సుంకాలు ఉంటాయన్న ట్రంప్



ఢిల్లీ, ఫిబ్రవరి 03: అమెరికా-భారత్‌ల మధ్య వాణిజ్య ఒప్పందానికి(×అఒఱఙ ఖూ ్‌తీఙఒవ ఒమఙశ్రీ) అంగీకారం కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇకపై భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై సుంకాలు 18 శాతానికి తగ్గాయి. ఈ విషయంలో దక్షిణాసియాలోని పొరుగుదేశాల కంటే మన దేశమే పైచేయి సాధించినట్లయింది. బంగ్లాదేశ్, శ్రీలంకపై టారిఫ్‌లు 20 శాతం కాగా.. పాకిస్థాన్‌పై 19 శాతం, చైనాపై 34 శాతం వరకు సుంకాలు ఉన్నాయి. భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందంపై తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని(ట్రేడ్ డీల్) 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఇది అంతర్జాతీయంగా పెరుగుతున్న భారత దేశ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్, అమెరికా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ కారణంగా ఇరు దేశాల పరస్పర సుంకాలు ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గాయని వెల్లడించారు. ప్రపంచ వ్యవహారాల్లో, సమతుల్యతను కాపాడుకోవడంలో భారత దేశ పాత్ర మరింత పెరుగుతుందని ఎన్డీఏ ఎంపీలతో ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంతో కొంతమంది తీవ్ర నిరాశకు గురయ్యారని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ హాస్యంగా వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ఎగుమతులు పెరిగేందుకు ఈ ఒప్పందం ఎంతో ఉపకరిస్తుందని ప్రధాని మోదీ వెల్లడించారు. మరోవైపు ఈ సమావేశంలో ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీని సత్కరించారు.

# మేడారం జాతర విజయవంతం



హైదరాబాద్, ఫిబ్రవరి 03: ములుగు జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేడారం జాతర విజయవంతమైందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మంగళవారం సెక్రటేరియట్‌లో విలేకర్లతో మంత్రి సీతక్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. జాతర పనులు, గుడి పనులు సజావుగా జరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. కొంత మంది జాతరతోపాటు ఏర్పాట్లపై విష ప్రచారం చేశారంటూ మండిపడ్డారు. ఎక్కడా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ముగిసిందని పేర్కొన్నారు. ఒక దొంగతనం ఘటనపై కొందరు తప్పుడు ప్రచారం చేశారని వివరించారు. ఒకట్రెండు రోజుల్లో 'తిరుగు జాతర' జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం ఈ జాతర ఏర్పాట్లు బాగున్నాయని ప్రశంసించారని మంత్రి సీతక్క వివరించారు. క్లాస్, మాస్‌తోపాటు ఉన్నత స్థాయి వర్గాల వారు సైతం ఈ జాతరకు భారీగా తరలివచ్చారని చెప్పారు. సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు ఈ మేడారం జాతరకు వచ్చినట్లు భావిస్తున్నామన్నారు. వచ్చే జాతర సమయానికి మేడారం పరిసర ప్రాంతాల్లోని రహదారులను వెడల్పు చేసి.. ట్రాఫిక్ జామ్‌లను నివారిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల కోసం ములుగు జిల్లా పరిధిలో పనులపై అధికారులతో సమీక్షిస్తామని ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# గురుకులాలు విద్యా నిలయాలా..?

# విషసర్పాలకు ఆవాసాలా..?

- విద్యార్థిని పూర్తి బాధ్యత రేవంత్‌దే : హరీష్ రావు



మహబూబాబాద్ జిలా: ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల సంగతి దేవుడెరుగు.. ఉన్న గురుకులాల పరిస్థితి అధ్వాన్నం చేశారని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. పాము కాటుకు గురై ఆస్పత్రిలో చేరిన గురుకుల విద్యార్థిని ప్రాణానికి పూర్తి బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి గురుకులంలో ఇంటర్ విద్యార్థిని అశ్మిత పాముకాటుకు గురై మృత్యువుతో పోరాడుతుందన్న ఘటనపై ఎక్స్ వేదికగా స్పందించారు. విద్యార్థిని పాము కాటుకు గురైన వార్త తనను ఎంతో కలిచివేస్తోందన్నారు. రేవంత్ రెడ్డి గారు మీ పాలనలో గురుకులాలు విద్యా నిలయాలా..? లేదంటే విషసర్పాలకు ఆవాసాలా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా ఇది మీ పరిపాలనా వైఫల్యం కాదా...? రూ.20 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అని చెబుతూ రంగుల లోకం చూపిస్తూ గురుకులాలను మీరు గాలికి వదిలేయడం సిగ్గుచేటన్నారు. గురుకులాల్లో పిచ్చి మొక్కలు తొలగించే దిక్కులేదు. చిమ్మచీకట్లో లైట్లు వేసే నాథుడు లేడు. అపరిశుభ్రత కారణంగా గురుకులాల్లో నేడు కుక్కకాట్లు, పాము కాట్లు సర్వసాధారణంగా మారిపోవడం అత్యంత దుర్మార్గమైన విషయమన్నారు. గురుకుల బిడ్డలకు కడుపునిండా తిండి లేదు.. ప్రాణాలకు రక్షణ లేదన్నారు. సీఎం హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి విదేశాల్లో ఫొటోలకు పోజులిస్తే ఇక్కడ పేద విద్యార్థులు ఆస్పత్రి పాలై కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలు చదువుకోవడానికి వెళ్తున్నారా..? లేక చావుతో పోరాడేందుకు వెళ్తున్నారా..? అని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి పతనమవుతున్న గురుకులాలను కాపాడాలి. రాజకీయ కక్షసాధింపుల మీదున్న శ్రద్ధలో కొంతైనా పేద పిల్లల బతుకుపై పెట్టండని విజ్ఞప్తి చేశారు.

# రైల్వే హబ్ గా హైదరాబాద్

## పీఎం ఆవాస్ కింద రాష్ట్రానికి 4.30లక్షల ఇళ్లు



హైదరాబాద్ : ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా కేంద్ర బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్-2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని ఆయన వివరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బడ్జెట్ సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఆ పథకానికి బడ్జెట్‌లో 9శాతం అధిక నిధులు కేటాయించారని చెప్పారు. వస్త్ర ఉత్పత్తి పరిశ్రమలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు.పీఎంఏవై కింద రాష్ట్రానికి 4.30లక్షల ఇళ్లు : ప్రతి జిల్లాకు బాలికల వసతి గృహం రాబోతున్నట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30లక్షల ఇళ్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందని వివరించారు. మేడారం జాతరకు కేంద్రం 3.70 కోట్లు కేటాయించిందన్నారు. నైనీ బొగ్గు గనుల వ్యవహారంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చుకుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.పీఎం ఆవాస్ కింద రాష్ట్రానికి 4.30లక్షల ఇళు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. బడ్జెట్ అంటే ఉచితాలు ప్రవేశపెట్టడమే అనే విధంగా ఆలోచిస్తున్నారు. కానీ ఈ ఏడాది బడ్జెట్ ఎన్నికల కోసం కాకుండా దేశంలోని అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం, బావితరాల భవిష్యత్ కోసం, 2047లో భారతదేశం ఒక అభివృద్ధి చేసిన దేశంగా పరివర్తన చెందేందుకు వేస్తున్న మరో అడుగు ఈ సంవత్సరం బడ్జెట్. హైదరాబాద్?కు రైల్వే ఉండటం వల్ల పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి"- కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి

## కేబినెట్ నిర్ణయం ఉంటే చాలు

## - గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపికపై సుప్రీంకోర్టు క్లారిటీ



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక విషయంలో సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. ఎమ్మెల్సీల ఎంపికకు అడ్డంకిగా తమ ఉత్తర్వులు లేవని తేల్చి చెప్పింది. గత సంవత్సరం ఆగస్టు 13 నాటి మధ్యంతర ఉత్తర్వుల్లోనే స్పష్టంగా చెప్పామని జస్టిస్ విక్రంనాథ్ ధర్మాసనం తెలిపింది. కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేసింది. తమ ఎన్నికపై జారీ చేసిన ఉత్తర్వులు ఎత్తివేయాలని అమిర్ అలీ సుప్రీంకోర్టులో వెకేట్ పిటిషన్ వేశారు. అమిర్ అలీ పిటిషన్‌ను దాసోజు శ్రవణ్ వేసిన ప్రధాన పిటిషన్‌తో జత చేస్తూ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ ధర్మాసనం మార్చి 19కి వాయిదా వేసింది. ఈ తీర్పుతో అజారుద్దీన్, కోదండరాం నియామకానికి దాదాపు అడ్డంకి తొలగినట్లే.

# నిరుద్యోగులను నమ్మించి నయవంచన



హైదరాబాద్, ఫిబ్రవరి 3: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందని అన్నారు. మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి యువత ఛీకొడుతోందని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలని హామీ అని చెప్పి... ఇప్పుడు ఐదేళ్ల హామీ అంటూ మాటమార్చారంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో మాజీ మంత్రి కేటీఆర్ పోస్టు చేశారు.కేటీఆర్ ట్వీట్.మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటోందన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి అడ్డదారిలో రేవంత్ గద్దె ఎక్కారన్నారు. ఇప్పుడు అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలిచ్చి సీఎం ఫోటోలకు ఫోజు కొట్టారన్నారు. ఆ తర్వాత మొత్తానికే చేతులెత్తేయడంతో తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని మాజీ మంత్రి విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును తెలంగాణ సమాజం నిత్యం గమనిస్తోందని మాజీ మంత్రి చెప్పారు. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు సీఎం ముక్కునేలకు రాసి క్షమాపణలు చెప్పినా క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారని విమర్శించారు.సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని చెప్పిన మాటకు రెండేళ్లయినా ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని వ్యాఖ్యలు చేశారు. 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయమని హెచ్చరించారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.


# మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

- మున్సిపల్ ఎన్నికలు, రాజకీయ పరిణామాలపై చర్చ



హైదరాబాద్, ఫిబ్రవరి 3: తెలంగాణలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలపై సీఎం రేవంత్ కొంతమంది మంత్రులతో త్షజాగా సమావేశమ య్యారు. ఈరోజుతో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియతో పాటు బీ-ఫాం అందజేత కార్యక్రమాలు కూడా పూర్త య్యాయి. ఇప్పటికే అభ్యర్థుల తరఫున జోరుగా కొనసాగుతున్న ప్రచారం మరింత విస్తృతం కానుంది. 116 మున్సి పాలిటీలకు, 7 కార్పొరే షన్‌లకు ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనుంది. వారం రోజులపాటు ప్రచారం నిర్వహి ంచుకు నేందుకు అవకాశం ఉండడంతో వ్యూహాలకు అధికార పార్టీ పదును పెడుతోంది.అందులో భాగంగా ఇవాళ పార్లమెంట్ వారీగా ఇంఛార్జిలుగా వ్యవహరిస్తున్న మంత్రులు, సీనియర్ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయా పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో తాజా రాజకీయ పరిణామాలతో పాటు పార్టీ బలాబలాలు, ప్రచార వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షీ నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇంఛార్జి మంత్రులు, సీనియర్ నాయకులు చర్చిస్తున్నారు.పార్లమెంటు నియోజక వర్గాల వారీగా తాజా పరిస్థితులపై చర్చ ముగిసిన తరువాత ఆయా మున్సిపాలిటీలల్లో పార్టీ పరంగా అనుస రించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే మున్సిపాలిటీల వారీగా డీసీసీ అధ్యక్షుల నుంచి పీసీసీ నివేదికలు తెప్పించుకుంది. ఆ నివేదికల ఆధారంగా సమీక్ష నిర్వహిస్తున్నట్లు పీసీసీ వర్గాలు వెల్లడించాయి.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనర్హత పిటిషన్‌పై విచారణ



హైదరాబాద్, ఫిబ్రవరి 3: తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనర్హత పిటిషన్‌పై రేపు కీలక అడుగు పడనుంది. ఆయనపై వచ్చిన ఫిర్యాదును అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించనున్నారు. ఉదయం 11 గంటలకు స్పీకర్ తన ఛాంబర్‌లో ఈ విచారణను చేపడతారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన కడియం శ్రీహరి, ఆ తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణాల వల్ల కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ మారినందుకు గాను ఆయనపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ విచారణలో భాగంగా, ఫిర్యాదు చేసిన కేపీ వివేకానంద గౌడ్ వాదనలను స్పీకర్ మొదటగా నమోదు చేస్తారు. కడియం శ్రీహరి పార్టీ మార్పు నిబంధనలకు విరుద్ధంగా ఎలా జరిగిందనే అంశంపై వివేకానంద తన దగ్గర ఉన్న ఆధారాలను స్పీకర్ ముందు ఉంచనున్నారు. ఈ విచారణ తర్వాత స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అని రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# ఫిబ్రవరి 12.న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను.జయప్రదం చేయండి.సీఐటీయూ

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**ఫిబ్రవరి 12న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మంగళవారం రోజు మాగనూరు పి హెచ్ సి మెడికల్ అధికారి డాక్టర్ గారికి సమ్మె నోటీస్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక విధానాల వల్ల ప్రజలు, కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించిన జాతీయ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ లు 2026 ఫిబ్రవరి 12 న ఒకరోజు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025 ను ఉపసంహరించుకోవాలని, పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్న ఎంజీఎన్ఆర్ఈజీఏ చట్టాన్ని కొనసాగించాలని,పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని తదితర డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్మిక వర్గ హక్కులపై నిరంతర దాడి కొనసాగించేందుకు తీసుకొస్తున్న ప్రజా ,కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో మండల కేంద్రాలలో జరిగే సమ్మె కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు.కేంద్ర బిజెపి తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా,కనీస వేతనాలు అమలు చేయాలని, అంగన్వాడి,



ఆశ, మున్సిపల్, వివో ఏ కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడుల ఉపసంహరణ ఆపాలని జరగబోయే సార్వత్రిక సమ్మెలో జిల్లాలోని కార్మిక వర్గం అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.పార్లమెంటులో మంద బలంతో కార్పొరేట్ అనుకూల చట్టాలు తీసుకువస్తూ కార్మిక వర్గాన్ని దోపిడీ చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు.ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అధికార యంత్రాంగం, యాజమాన్యాలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ పి హెచ్ సి అధ్యక్షురాలు శాంతమ్మ అనురాధ పార్వతమ్మ అంజమ్మ అనంతమ్మ సుమిత్ర పారిజాత సుగుణ నర్సమ్మ సరిత అనంతమ్మ ఆశమ్మ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుని పరామర్శించిన జనసేన పార్టీ ఇంచార్జ్ మణికంఠ గౌడ్



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.** మక్తల్ నియోజకవర్గ జనసైనికుడు కొత్తపల్లి లోకపల్లి భీమేష్ కు ప్రమదవశత్తూ రోడ్ ఆక్సిడెంట్ లో పరిస్థితి విషమించి హైదరాబాద్ లో డాక్టర్ మణికంఠ గౌడ్ గురువులు అయిన డాక్టర్ రాజేశ్వర్ సర్ డాక్టర్ శంకర్ సర్ యజమానులు శంషాబాద్ సన్ రైస్ హాస్పిటల్ లో ప్రాణాపాయ స్థితి నుండి ఆరోగ్యం కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని వాళ్ల కుటుంబానికి వాళ్లకు ధైర్యం చెప్పిన మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ డాక్టర్ మణికంఠ గౌడ్ మరియు జనసేన పార్టీ ముఖ్య నాయకుడు గౌడి బాల్ రెడ్డి పాల్గొన్నారు

# సీఎం.కప్.2025.ప్రారంభోత్సవం



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి. రాష్ట్ర క్రీడల శాఖ మంత్రివర్యులు .వాకిటి శ్రీహరి.అధికారికంగా ప్రకటించారు మరియు ప్రారంభించారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా క్రీడా పోటీలుగా నిర్వహించే ప్రముఖ క్రీడా కార్యక్రమం.కృష్ణ మండల జడ్పీహెచ్ఎస్. పాఠశాలలో మంగళవారం.సీఎం కప్ పోటీలను ప్రారంభించడం జరిగినది.యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ మాట్లాడుతూ క్రీడల్లో విద్యార్థులు , క్రీడాకారులు ఒక దృఢమైన సంకల్పంతో క్రీడలలో తమకున్న ఉత్సాహాన్ని చాటుతూ , గ్రామ స్థాయి నుంచి మండల , జిల్లా , రాష్ట్ర మరియు నేషనల్ లెవెల్ వరకు ఎదిగి మన ప్రాంత పేరు , పాఠశాల పేరు తేవాలని సూచించడం జరిగినది. కార్యక్రమంలో కృష్ణ మండల తహశీల్దార్ శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ సోలాపూర్ నగేష్ , ఉప సర్పంచ్ రేష్మా , ఏం ఈ ఓ నిజాముద్దీన్ జీపీ ఓ తిరుపతి రెడ్డి ఉపాధ్యాయులు నాగరాజు , వార్డ్ మెంబెర్ సి నాగరాజు , పి ఈ టి లు , ఉపాధ్యాలులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం కబడ్డి పోటీలను ప్రారంభించడం జరిగింది.

# రాష్ట్రస్థాయి గిరిజన క్రీడల్లో ఐటీడీఏ భద్రాచలం రెండోసారి ఓవరాల్ ఛాంపియన్

**- అభినందించిన ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఐఎఎస్**

**మన మహతి న్యూస్ భద్రాచలం**

ఏటూరు నాగారంలో జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడల్లో ఐటీడీఏ భద్రాచలం విద్యార్థినీ విద్యార్థులు రెండోసారి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించడం ఆనందకరమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. ఈ విజయంతో ఆగకుండా జాతీయ,అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని ఐటీడీఏకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

మంగళవారం రాత్రి ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, అథ్లెటిక్స్ సహా అన్ని విభాగాల్లో విద్యార్థులు అద్భుత ప్రదర్శన చేశారని ప్రశంసించారు. గెలుపోటములు సహజమని, ప్రతి ఆటను గెలవాలనే లక్ష్యంతో ఆడాలని సూచించారు. పీఈటీలు, పీడీలు, కోచుల సమిష్టి కృషివల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు.ఈ ఏడాది పది పాఠశాలలకు క్రీడా సామగ్రి అందిస్తామని, ఫుట్‌బాల్, హాకీ, సాఫ్ట్‌బాల్ వంటి క్రీడలకు అవసరమైన మెటీరియల్ త్వరలో సరఫరా చేస్తామని తెలిపారు. అథ్లెటిక్స్‌లో మరింత ప్రత్యేక శిక్షణ అవసరమని, సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తామని వెల్లడించారు.రాష్ట్రస్థాయి పోటీల్లో ఐటీడీఏ భద్రాచలం జోన్ నుంచి 240 మంది క్రీడాకారులు, 28 మంది కోచులు పాల్గొని 10 క్రీడాంశాల్లో విజయం సాధించారు. అనంతరం మెడల్స్ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ రాంబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు హరికృష్ణ, మోతిలాల్, హైమావతి, అంజయ్య, రవీందర్, కృష్ణారావు, శిరోమణి, వెంకటేశ్వర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







# లక్ష్మీదేవిపల్లి అంగన్వాడీ సెంటర్‌లో టి.హెచ్.ఆర్ పంపిణీ



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** ఐసిడిఎస్ పథకం కింద 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లలు,గర్భిణీ స్త్రీలు,పాలిచ్చే తల్లులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం పంపిణీ చేసే కార్యక్రమం లక్ష్మీదేవిపల్లి అంగన్వాడీ సెంటర్‌లో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.సూపర్వైజర్ పి.రమాదేవి,గ్రామ సర్పంచ్ తాటి అనిత పాల్గొని లబ్ధిదారులకు టి.హెచ్.ఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సి.హెచ్.అంజమ్మ, టి.పుష్పతో పాటు లబ్ధిదారులైన తల్లులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తిరువూరు రౌడీ షీటర్-బ్లాక్ మెయిలర్-హనీ ట్రాపర్-కనపర్తి రేణుక ను - అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పోలీస్

**మన మహతి న్యూస్ : ఫిబ్రవరి.4 తిరువూరు ప్రతినిధి : భ్రమరాంబ**

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో తిరువూరు మండలం తిరువూరు నగర పంచాయతీకి చెందిన తంగేళ్ల బీడు (ఎన్టీఆర్ కాలనీకి)చెందిన రౌడీషీటర్,బ్లాక్ మెయిలర్,హనీ ట్రాపర్,శనివారం అర్ధరాత్రి ఒక లేడీ ని వేరచూపి పక్కా ప్లాన్ తో ముందుగానే ఒక నకిలీ పోలీసు ను కూడా ఏర్పాటు చేసుకొని విటుడు మాధవరావును తన ఇంటికి రప్పించుకొని ఆ విటుడు మాధవరావు ఈ హనీ ట్రాపర్ ఏర్పాటు చేసుకున్న ఒక మహిళ విరువురు ఏకాంతంగా ఉన్న సమయంలో తలుపు తట్టి ఏమి ఏర్పాటు చేసుకున్న ఒక నకిలీ పోలీసు రప్పించి ఏకాంతముగా ఉన్న విటుల తలుపు తట్టి ఈ నకిలీ పోలీస్ నేను పోలీసులను అంటూ నేపథ్యంలో ఈ బ్లాక్ మెయిలర్ నీమీద రేపికేసి పెడతాను అని అనేక విధాలుగా మానసికంగా భయభ్రాంతులకు గురిచేసి ఆ విటుడు మాధవరావును కొట్టి అతను వద్ద ఉన్న కొంత డబ్బును అతని ఒంటిపై ఉన్న బంగారపు నగలను కూడా బలవంతంగా తీసుకున్నట్లు ఆరోపణలు. ఆ నేపథ్యంలోనే సోమవారం తిరువూరు పోలీస్ వారు ఎటువంటి ప్రెస్ మీట్ పెట్టకుండా ఏ జర్నలిస్టులు రాకుండానే వీరికి వీరే ప్రెస్ నోట్ ఈ గ్రూపులో పెట్టేసి ఈ బ్లాక్ మెయిలర్ ను న్యాయస్థానానికి రిమైండ్ కి పంపడం దీని వెనక ఎన్నో అవమానాలు లేకపోలేదు అదేవిధంగా ఈ హనీ ట్రాపర్ బ్లాక్ మెయిలర్ గతంలో కూడా ఒక గ్యాంగును ఏర్పరచుకొని ఇదే సిచువేషన్ లో నకిలీ పోలీసును ఒక విలేకరులను ఏర్పరచుకొని తిరువూరు నియోజవర్గంలో కాక ఎన్టీఆర్ జిల్లాలను కూడా టార్గెట్ చేసుకొని కొంతమంది వద్దనుండి కొన్ని లక్షలు వసూలు చేసిన నేపథ్యంలో ఇదే నియోజకవర్గంలో ఉన్న పోలీస్ అధికారులు రికవర్ చేసినటువంటి సందర్భాలు లేకపోలేదని ఆరోపణలు. ఈ






15.రోజులు తర్వాత మరలా బయటకు వచ్చి మరల అదే పనులు చేస్తూ ఉంటుందని అక్కడ ప్రజలు వాపోతూ ఉన్నారు . ఈ విషయంపై పై ఉన్నత పోలీసు అధికారులు చట్టబడును చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు మరిన్ని వాస్తవాలతో మీ ముందుకు మరో సంచకలో

# మక్తల్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బి ఆర్ ఏస్ పార్ట అభ్యర్థులు




**మన మహతి న్యూస్. ప్రతినిధి. నారాయణపేట**

జిల్లాలోని మక్తల్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంగళవారం నాడు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పోటీ చేస్తున్న అభ్యర్థులతో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్త శ్రీనివాస్ గుప్తా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు ఏ మయిపాల్ రెడ్డిపట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు అన్వర్ హుస్సేన్ పట్టణ ప్రధాన కార్యదర్శి చందాపురం అశోక్ కుమార్ గౌడ్ కొత్త గార్లపల్లి నరసింహ రెడ్డి జుట్ల సాగర్ నరేష్ ఇతరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో లీనమైన చింతా నాగరాజు

**- 38వ డివిజన్ లో భారీ మెజారిటీతో గెలుస్త అని**

**- ధీమా వ్యక్తం చేస్తున్న చింతా నాగరాజు**





**మన మహతి న్యూస్ పాల్వంచ** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మున్సిపాలిటీ 38వ డివిజన్ లో విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ యొక్క ఔతన్యాన్ని చాటి చెప్తూ కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి నిను గెలిచాక డివిజన్ రూపు రేఖలు మార్చి విధంగా చేసిన ప్రణాళికను ప్రజలకు వివరిస్తూ నాగరాజు తండ్రి చింతా వెంకట్రావ్ గతంలో ప్రజలకు చేసిన సేవలు కాంగ్రెస్ పార్టీలో గత 40సం కాలంగా వెంట్రావ్ పార్టీ కోసం చేసిన సేవలు ప్రజలకు గుర్తు చేస్తూ మి అమూల్యమన ఓటు హస్తం గుర్తు పై వేసి నన్ను గెలిపించండి డివిజన్ అభివృద్ధికి పాటుపడండి అని తెలియజేసుకుంటూ ఇంటింటి ప్రచారంలో చింతా నాగరా

# రౌడీ షీటర్-బ్లాక్ మైలర్-హనీ ట్రాపర్-కనపర్తి రేణుక-నుండి మాకు రక్షణ కావాలి

**అంటున్న తంగేళ్ల బీడు ప్రజలు - ఈ పోలీసు రక్షణ కల్పిస్తుందా?**

**రౌడీ షీటర్-బ్లాక్ మెయిలర్- హనీ ట్రాపర్ అరెస్టుతో!**

**ఆ ఆనందాన్ని సామాజికవేత్త డెమోక్రసీ ప్రతినిధి మెహర్ బాబాతో!**

**కుటుంబాలలో మనసుల్లో ఆనందం వ్యక్త పరుస్తున్న స్థానికులు!**

**త్వరలోనే తంగేళ్ల బిడికి వెళతా - ప్రజా పక్ష నేత మెహర్ బాబా!**










**మన మహతి న్యూస్ : ఫిబ్రవరి.4 తిరువూరు ప్రతినిధి : భ్రమరాంబ** తిరువూరు పట్నం తంగేళ్ల బీడు ఎన్టీఆర్ కాలనీకి వాసులు కొందరు ఫోన్ చేసి సామాజికవేత్త,జర్నలిస్టుకు,ఫోన్లో ధన్యవాదాలు తెలిపారు. కొందరు ఫోన్ లో ప్రశ్నించిన సందర్భాలు కూడా ఉన్నాయి అటువంటి రౌడీషీటర్ను బ్లాక్ మెయిలర్ ను ఎందుకు పట్నంలో ఉంచుతున్నారు మీరు సహకరించండి అంటూ కొందరు ఆ బ్లాక్మెయిలర్ వార్తలు మీ డెమోక్రసీ పత్రికలో దమ్ము ధైర్యంతో ప్రజలకు అధికారుల దృష్టికి తీసుకువెళుతున్నందుకు ధన్యవాదాలు అన్న అని డెమోక్రసీ అభిమానులు కొందరు ఫోన్ చేసిన సందర్భాలు.

నీ నేపథ్యంలోనే ఇటువంటి దాన్ని గ్రామ పరిష్కరణ చేయాలి మేము రాత్రులు ఆ పేటలో భయభ్రాంతులతో కాలం గడుపుతున్నాము నిద్రలేని రోజులు చాలా ఉన్నాయి ఆ కుటుంబం ఏదో ఒక అరాచకాలు సృష్టిస్తున్న ఎన్నో రాత్రులు గడిపాము.రాత్రి సమయంలో నిద్ర లేకుండా కూడా మేము మెలుకువ లతో గడిపిన సందర్భాలు లేకపోలేదు అంటూ సామాజికవేత్త డెమోక్రసీ జర్నలిస్టుకు ఫోన్ ద్వారా తెలిపారు. హ్యూమన్ రైట్స్ అంటే సగము న్యాయవాదులు కథన మరి కొన్ని కేసుల్ని హ్యూమన్ రైట్స్ వారి దృష్టికి అధికారులు తీసుకువస్తారు కదా? ఇన్ని పదవి ఇంత త్యాగం పెట్టుకొని అటువంటి దాన్ని గ్రామంలో లేకుండా చేయటానికి మీ సహాయ సహకారాలు అందించండి అన్నా అంటూ ఫోనులో ప్రస్తావించిన స్థానిక ప్రజలు త్వరలోనే డైరెక్టర్గా ఆ పేటకు వెళ్లి ఆ స్థానిక ప్రజల భయ ఆందోళన ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని మెహర్ బాబా తెలిపారు.

# టీటీడీ లడ్డు ప్రసాదం పై అసత్య ప్రచారాలు చేస్తూ - వైసిపి నేతల ఇండ్లపై దాడులకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేయాలి

**- తిరువూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన!**

**- తిరువూరు నియోజవర్గ వైయస్సార్ శ్రేణులు!**




**మన మహతి న్యూస్ : ఫిబ్రవరి.4 తిరువూరు ప్రతినిధి : భ్రమరాంబ** వైసిపి నేతల ఇళ్లపై దాడులకు పాల్పడ్డ వారిని,టిటిడి లడ్డు ప్రసాదం పై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని తిరువూరు పోలీస్ స్టేషన్లో నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ పార్టీ శ్రేణులతో కలిసి ఫిర్యాదు చేశారు.టిటిడి ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసి వైయస్ జగన్ పై అసత్య ప్రచారాలు చేశారని మండిపడ్డారు. సిబిఐ రిపోర్టులో వాస్తవాలు తేటతెల్లం కావడంతో వైసిపి నేతల ఇళ్లపై దాడులు చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ తెరదీసారన్నారు.శాంతి సామరస్యం,మత్తుల మనోభావాలు దెబ్బతినకుండా కాపాడేలా పోలీసుల చర్యలు తీసుకోవాలని తిరువూరు నియోజవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కోరారు.

# వైసీపీ నేతల ఇళ్ల పై దాడులు చేసిన వారిని,టీటీడీ లడ్డు ప్రసాదం పై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని

**- మాచవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన!**

**- ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్!**

**టీటీడీ ప్రసాదం లో జంతు కొవ్వు కలిసిందనీ సీఎం చంద్రబాబు అబద్ధాలు ప్రచారం చేశారు!**

**- చంద్రబాబు,పవన్ కళ్యాణ్ కలిసి జగన్ పై అవాస్తవాలు చెప్పారు!**

**మన మహతి న్యూస్ : ఫిబ్రవరి.4 తిరువూరు ప్రతినిధి : భ్రమరాంబ**

వైసిపి నేతల ఇండ్లపై దాడులు చేసిన వారిని టిడిపి లడ్డు ప్రసాదం పేరుపై అచిత ప్రసాదాలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇండియా జిల్లా అధ్యక్షులు దేవుని అవినాష్ విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నేతలు చెప్పింది పచ్చి అబద్ధం అని ప్రజలకు స్పష్టంగా అర్థం అయింది

డైవర్షన్ పాలిటిక్స్ కోసం అంబటి రాంబాబు ఇంటి పై దాడి చేశారు

టీడీపీ నేతలు కర్రలు రాడ్లు తో దాడి చేశారు.

అక్కడ ఉన్న హీట్ వాతావరణంలో నోరుజారి మాట్లాడారు వెంటనే క్షమాపణ కోరారు

ఇంటిలో మహిళలు ఉంటే అదికూడా చూడకుండా ఇల్లు తగలబెట్టారు

అదే విధంగా జోగి రమేష్ ఇంటిపైకూడ అన్యాయంగా దాడి చేశారు

నారా లోకేష్,ఎంపీ కేసినేని చిన్ని ఆధ్వర్యంలో జోగి రమేష్ ఇంటిపై దాడి జరిగింది

విజయవాడలో పెట్రోల్ బాంబు సంస్కృతి తీసుకొచ్చారు

ఎంపీ ఇప్పుడు అమాయకుడులాగ మాట్లాడుతున్నాడు

చిన్ని లాంటి వ్యక్తి ఎంపి గా మన దౌర్భాగ్యం అని అవినాష్ మాట్లాడారు ఎంతోమంది గొప్ప వ్యక్తులు విజయవాడకు ఎంపీ గా చేశారచిన్ని పేరు తలిస్తేనే సెటిల్మెంట్ లు,అవినీతి,అక్రమాలు,దందలు గుర్తుకు వస్తాయి అని అవినాష్ తెలిపారు.దాడి చేసిన వారంతా చంద్రబాబు,కేశినేని చిన్ని కి దగ్గరగా ఉన్నవారేవీళ్లు బరోసా ఇవ్వబట్టే వారు దాడి చేశారు






ఇలాంటి నీచమైన సంస్కృతి గతంలో ఎప్పుడు చూడలేదు

చంద్రబాబు,పవన్ కళ్యాణ్ లు లడ్డు ప్రసాదం పై చేసిన అసత్యలకు వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలి అని అవినాష్ డిమాండ్ చేశారు.టీడీపీ గుండాలతో పోలీసులు మంతనాలు జరిపి దాడికి సహకరించారు.

పోలీస్ వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయింది ఈ సందర్భంగా అవినాష్ వెల్లడించారు.పోలీసులు ఆదివారం నాడు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేసే సమయంలో వారిని టీడీపీ నేతలకు అప్పచెప్పి దాడులకు సహకరించేలాగ చేశారు

మేము వేసుకుంది పోలీస్ యూనిఫాం అని నమ్మితే దాడి చేసిన వారిని నడిరోడ్డు పై నడిపించి అరెస్ట్ చేయండి

ఇంకా మూడు సంవత్సరాలు మాత్రమే ఉంది తరువాత అంత మాదే అని గుర్తుంచుకోవాలి

కూటమి నేతలు ఎగిరితే ఏమి చేయాలో మాకు తెలుసు రిటర్న్ గిఫ్ట్ తప్పకుండా ఇస్తాం

పోలీస్ అధికారులు రిటైరైన వదిలిపెట్టం

జగన్ చేసిన అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలు కోరుకుంటున్నారు

టీడీపీ ఎప్పుడు అధికారంలో ఉన్నా కాల్ మనీ కేసులు,మర్డర్లు,అక్రమాలు, దందలు జరుగుతున్నాయి

వైసీపీ అధికారంలోకి వస్తె అందరికీ బుద్ధి చెబుతాం

టీటీడీ లడ్డు విషయంలో దొంగలు లాగ దొరికిపోయే సరికి ఏమి చేయాలో వారికి అర్థం కావటంలేదు

పవన్ కళ్యాణ్ కావాలనే పార్టీ శ్రేణులను ఉసి గొలుతున్నడు

ప్రజలు నమ్మించే పరిస్థితి లో లేరు అని కూటమి నేతలు గ్రహించాలి


ఆంధ్రప్రదేశ్ లోఇప్పుడు ఉన్న పరిస్థితి గతంలో బీహార్ లో ఉండేది

దాడి చేసిన వారు ఎవరో కళ్ళ ముందు కనిపిస్తున్న పోలీసులు ఏమి చేయలేకపోతున్నారు.

అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవినేని అవినాష్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ,డివిజన్ పదవుల్లో ఉన్న నాయకులు,ఫ్లోర్ లీడర్,డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు,సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలకు జడ్.పి.హెచ్.ఎస్ కర్ని విద్యార్థుల ఎంపిక




**మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం. జనవరి 18, 19 ,20 తేదీలలో నారాయణపేట్ మినీ స్టేడియం గ్రౌండ్ లో జరిగిన 35వ తెలంగాణ సబ్ జూనియర్ బాల బాలికల ఖో-ఖో పోటీలలో, మక్తల్ మండలం జడ్.పి.హెచ్.ఎస్ కర్ని విద్యార్థులు డి .అరవింద్, బి .రేవతి లో పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.రూప తెలిపారు. జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన కర్ని విద్యార్థులు అరవింద్, రేవతి ఈనెల 1 నుండి ఫిబ్రవరి 5 వరకు హర్యానా రాష్ట్రం కురుక్షేత్ర లో ప్రస్తుతము జరుగుచున్న 35వ ఖో -ఖో సబ్ జూనియర్ జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున ఆడుతున్నారని బి.రూప హర్యానా రాష్ట్రం నుండి ఫోన్ ద్వారా విలేకరులకు సమాచారం ఇచ్చారు. బి. రూప తెలంగాణ రాష్ట్రం నుండి టెక్నికల్ అఫీషియల్ గా వెళ్లారు. జాతీయస్థాయి ఖో ఖో క్రీడలకు ఎంపికైన విద్యార్థులను, అందుకు కృషి చేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.రూపను తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్. కృష్ణమూర్తి, బి.గోపాలం ,విలియం పాఠశాల జి హెచ్ ఎం వెంకటయ్య , సర్పంచ్ రాధా దత్తు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# కేంద్ర బడ్జెట్ లో గిరిజనులకు అన్యాయం తెలంగాణ గిరిజన సంఘం హనుమకొండ జిల్లా కమిటీ వాంకుడోత్ వాంకుడోత్ వీరన్న నాయక్

**హనుమకొండ జిల్లా మన మహతి న్యూస్ ప్రతినిధి:-**

పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన2026-27 బడ్జెట్ కేటాయింపుల్లో గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ గిరిజన సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వి వీరన్న అధ్యక్షులు పల్లకొండ శ్రీకాంత్ లు ఒక ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు. వికసిత్ భారత్ అంటూ గిరిజనులను మరింత పేదరికంలో నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులున్నాయని విమర్శించారు. గత ఏడాది బడ్జెట్లో గిరిజన సంక్షేమానికి 14,925 కోట్లు కేటాయింపులు చేస్తే సవరించిన అంచనాల్లో 4101 కోట్లు తగ్గించి కేవలం 10824 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులను మోసం చేసిందన్నారు. 2026-27 బడ్జెట్లో 15,421 కోట్లు కేటాయింపులు చేసిందని అన్నారు. గత బడ్జెట్ కంటే కేవలం 496 కోట్లు పెంచిందన్నారు.ఇంతపేలవమైన బడ్జెట్ తో దేశంలో ఉన్న 15 కోట్ల మంది ఆదివాసి గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి ఎలా సాధ్యమో కేంద్ర బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక రాష్ట్రంలో కేటాయించే బడ్జెట్ కంటే తక్కువ కేటాయించడం కేంద్రం యొక్క బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు.మొత్తం 53,47,315 కోట్ల బడ్జెట్లో దేశ గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా 7 శాతం ప్రకారం గిరిజన సబ్ ప్లాన్ కు కేటాయించాల్సిన నిధులను సైతం అంకెల గారడీకి పాల్పడిందని ఆరోపించారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పోరేట్లు,బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన



కేటాయింపులు చేసిందని అన్నారు. ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులను మరింత ప్రోత్సహించాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులను సైతం గతేడాది సవరించిన అంచనాల్లో కంటే తగ్గించడం ఆందోళన కలిగించే అంశమని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి అర్థంపర్థం లేని పథకాల పేర్లు పెట్టడం,పేర్లు మార్చడం తప్పా గిరిజనులకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు.ధరిత్రి ఆబా జన్ జాతీయ గ్రామ్ వికాస్ అభ్యాన్ పథకానికి గతేడాది 2వేల కోట్లు కేటాయించగా సవరించిన అంచనాల్లో 1500 కోట్లు తగ్గించి ఈ ఎడాది 2013 కోట్లు కేటాయించిందన్నారు.రాజ్యాంగబద్ధంగా 275(1) అధికరణ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత గిరిజనుల అభివృద్ధికి గ్రాంట్ గా ఇవ్వాల్సిన నిధులను సైతం పెంచకపోవడం దుర్మార్గమని ఆరోపించారు. గత ఏడాది 1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి అదనంగా కేటాయించి 1542 కోట్లుగా చూపి అంకెల గారడి చేసిందని అన్నారు. దేశవ్యాప్తంగా గిరిజన తెగల్లో పెరుగుతున్న నిరుద్యోగాన్ని రూపుమాపే విధంగా చిన్న పరిశ్రమలు, స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి వంటి రంగాల్లో నిధులను అధికంగా కేటాయించకపోవడం బాధాకరమని అన్నారు. గిరిజనుల్లో పేదరికం,అనారోగ్యం రోజు రోజుకు పెరుగుతోందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో కూడా మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి పనికి గ్యారెంటీ ఇవ్వని జి రాంజీ జీ చట్టాన్ని తీసుకురావడం గిరిజనులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో గిరిజన యూనివర్సిటీ ఎప్పటి లోపు నిర్మిస్తారో చెప్పకపోవడం ప్రధానమంత్రి ఇచ్చిన హామీని కాలరాయడమేనని అన్నారు వి వీరన్న నాయక్ తెలంగాణ గిరిజన సంఘం హనుమకొండ జిల్లా ప్రధానకార్యదర్శి...

# కోదండరాంను ఎమ్మెల్యేగా పెద్దల సభకు పంపటం వాళ్లకు ఇష్టం లేదు

హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీ ఖాన్‌లను నామినేట్ చేసిన విషయం తెలిసిందే. అయితే కళలు, సామాజిక, సాహిత్యం, విజ్ఞానశాస్త్రం వంటి రంగాల్లో విశేష కృషి చేసిన వారికే గవర్నర్ కోటా వర్తిస్తుందని.. పొలిటికల్ నేపథ్యం ఉన్నవారికి ఎలా నామినేట్ చేస్తారని బీఆర్ఎస్ నేతలు సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీంతో సుప్రీం కోర్టు వారి నియామకాన్ని రద్దు చేసింది. తాజాగా.. ఈ ఎపిసోడ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక కామెంట్స్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన కోదండరాం వంటి వారిని పెద్దల సభకు పంపటం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ నేతలకు ఇష్టం లేదని అన్నారు.సోమవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లో 'తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్టు' ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి జాతీయ అవార్డు-2025ను సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి అవార్డు



అందజేశారు. అనంతరం మాట్లాడిన సీఎం... ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబమే అనుభవించిందని మండిపడ్డారు. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల రూపాయల ఆస్తులు వారికి ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. నేరాలు చేస్తాం.. ప్రశ్నించొద్దంటే ఎలా అని ప్రశ్నించారు. ఉద్యమకారులమని వారికి వారే రాసుకుంటున్నారని.. చేసిన తప్పులకు పోలీసులు నోటీసులు ఇస్తే తప్పేంటని నిలదీశారు.ఉద్యమ సమయంలో సర్వం కోల్పోయిన వారు రాష్ట్రంలో ఎంతో మంది ఉన్నారని అన్నారు. కానీ కేసీఆర్ కుటుంబం మాత్రం వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, రూ.వేల కోట్లు సంపాదించిందని తీవ్ర ఆరోపణలు చేశారు. చేయాల్సిన తప్పులన్నీ చేసిన కేసీఆర్ జాతిపిత ఎలా అవుతారని ప్రశ్నించారు. ప్రజలు తిరస్కరించినపుడే అర్థం చేసుకోవాలని.. ఆ ఓటమిని తెలంగాణ ప్రజలపైనే నెట్టడం ఎంత వరకు సబబు కాదని హితవు పలికారు. ఉద్యమకారులు అని చెప్పుకొనే వారికి.. కోదండరాం ఉద్యమకారుడిగా కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. అన్ని పార్టీలను ఏకం చేసి రాజకీయ ఐకాస ఏర్పాటు చేసిన కోదండరాంను అనాడు తీవ్రంగా అవమానించారని గుర్తు చేసారు. ఇంటి తలుపులు బద్దలు కొట్టి మరీ అరెస్టు చేశారని అన్నారు. కోదండరాంను ఎమ్మెల్సీగా నామినేట్ చేస్తే.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆక్షేపించారు.

# ఓటీఆర్‌లో టీజీపీఎస్సీ కీలక సంస్కరణ - అభ్యర్థులూ ఆ వివరాలు వెంటనే అప్‌డేట్ చేసుకోండి

హైదరాబాద్ : ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసుల కమిషన్ కీలక సంస్కరణ చేపట్టింది. దరఖాస్తు నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ వరకు జాప్యాన్ని తగ్గించడంతో పాటు పారదర్శకతను పెంచనుం ది. దరఖాస్తులో కీలకమైన వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ (ఓటీఆర్) చేసు కున్న 31.56 లక్షల మంది తమ ఐడీ సహాయంతో తాజా వివరా లను నవీకరించుకోవాలని (అప్‌డేట్ చేసుకోవాలని) స్పష్టం చేసింది. తాజా వివరాల ఆధారంగానే భవిష్యత్తులో ఉద్యోగ నియా మక పరీక్షకు దరఖాస్తు చేసేందుకు అర్హత లభిస్తుందని వెల్లడించింది. ఈ నెల 25వ తేదీలోగా అభ్యర్థులందరూ అదనపు అర్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలను ఓటీఆర్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు.ధ్రువపత్రాల పరిశీలన సులభ తరం : రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తయింది. ఎస్సీ అభ్యర్థులకు సంబంధించి సబ్?క్యాస్ట్?ల వారీగా గ్రూపులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయా అభ్యర్థులు ఓటీఆర్‌లో సవరణ చేయాలంటూ ఇప్పటికే టీజీపీఎస్సీ సమాచారం ఇచ్చింది. వీరితో పాటు మిగతా అభ్యర్థులు కూడా తప్పనిసరిగా అప్‌డేట్ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. గతంలో విద్యార్హతలు, వ్యక్తిగత వివరాలు పేర్కొన్నా, వాటికి ఎలాంటి ఆధారాలు (డాక్యుమెంట్లు) సమర్పించాలని లేదు. తాజాగా అన్ని ఆధారాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని పేర్కొంది. తద్వారా భవిష్యత్తులో ఏదైనా ఒక ఉద్యోగ నియామక ప్రకటనకు వారు అర్హులవుతారా? లేదా?



అనేది సాంకేతిక పరిజ్ఞానంతో నిర్ణయించనున్నారని తెలుస్తోంది. దీని ద్వారా రిజల్ట్స్? విడుదలయ్యాక ధ్రువపత్రాల పరిశీలన మరింత సులభతరమవుతుంది. ముందుగానే ఓటీఆర్‌లో వివరాలన్నీ నిక్షిప్తం కావడంతో వాటిని సంబంధిత విశ్వవిద్యాలయాల ద్వారా ముందస్తు పరిశీలన చేపట్టి, వేగంగా నియామక ప్రక్రియలు ముగించేందుకు వీలవుతుందని కమిషన్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.సవరణలు ఇలా : ఉద్యోగార్థులందరూ ఓటీఆర్‌లో (వన్?టైమ్ రిజిస్ట్రేషన్?)లో తాజా కలర్ ఫొటోను అప్‌లోడ్ చేయాలి. కొత్త విద్యార్హతలను ఎంటర్ చేయడంతో పాటు ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. ఒకసారి అప్‌డేట్ చేసిన ఓటీఆర్ ఆ అభ్యర్థి లేదా కమిషన్ రద్దు చేసేవరకూ చెల్లుబాటులో ఉంటుంది. ఓటీఆర్‌లో అదనపు అర్హతలు, అడ్రస్, ఈడబ్ల్యూఎస్ (ఎకనామికల్లీ వీకర్ సెక్షన్), నాన్‌క్రిమిలేయర్ కేటగిరీలు, సెల్‌ఫోన్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ మినహా ఇతర వివరాలు అప్‌డేట్ చేసేందుకు వీల్లేదు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చేందుకు : రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కొత్త నోటిఫికేషన్లు ఇచ్చేందుకు టీజీపీఎస్సీ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే పెండింగ్ ఉద్యోగ నియామకాలన్నీ పూర్తి చేసిన కమిషన్, కొత్తగా గుర్తించిన కొలువులను భర్తీ చేసేందుకు సమాయత్తమవుతోంది. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో భాగంగా తొలుత ఇంజినీరింగ్ సర్వీసులతో నియామక ప్రక్రియను కమిషన్ ప్రారంభించనున్నట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వ ఇంజినీరింగ్ విభాగాల్లో గుర్తించిన ఖాళీ పోస్టులన్నీ ముందుగా భర్తీ చేయనుంది. తాజాగా చేపట్టిన ఓటీఆర్ అప్‌డేట్ ముగిసిన అనంతరం నోటిఫికేషన్ విడుదల కానుంది. ప్రభుత్వ విభాగాల నుంచి అందిన ప్రతిపాదనలు, రోస్టర్ ఆధారంగా కమిషన్ ఇప్పటికే పరిపాలన ప్రక్రియ పూర్తి చేసిందని, 500కు పైగా ఇంజినీరింగ్ పోస్టులతో తొలి ప్రకటన విడుదలవ్వనున్నట్లుగా సమాచారం.గ్రూప్-3 ఉద్యోగ్గులకు ఎంపికైన వారి జాబితా విడుదల : తెలంగాణ గ్రూప్?-3 కొలువులకు ఎంపికైన వారి జాబితాను టీజీపీఎస్సీ కొద్ది రోజుల క్రితం విడుదల చేసింది. ఈ మేరకు 1370 పోస్టులకు అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. 2024 డిసెంబరు 17, 18 తేదీల్లో గ్రూప్?-3కి సంబంధించిన పరీక్షలు జరిగాయి. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2.67లక్షల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైన విషయం తెలిసిందే. గతంలో జనరల్ ర్యాంకింగ్స్, మెరిట్ జాబితాలను విడుదల చేసిన అధికారులు, వెబ్ ఆప్షన్ల నమోదు ప్రకియను చేపట్టారు. అనంతరం అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన జరిగింది.

# హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ ఆ ప్రాంతంలో కొత్త స్కైవాక్ ట్రాఫిక్ సమస్యలకు చెక్

హైదరాబాద్:ఐటీ హబ్‌గా దూసుకెళ్తున్న హైదరాబాద్‌లో రోజు రోజుకూ జనాభా భారీగా పెరిగిపోతోంది. ఐటీ కారిడార్‌లో నిత్యం లక్షల మంది టెకీలు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఉదయం, సాయంత్రం ఆ మార్గాల్లో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. ఈ ట్రాఫిక్‌ను తగ్గించేందుకు ప్రభుత్వం.. ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, రోడ్డు విస్తరణ పనులను ఎప్పటికప్పుడు చేపడుతూనే ఉంది. అయినప్పటికీ జనం, వాహనాల రద్దీతో.. నగరంలో జనం ట్రాఫిక్ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. అదే సమయంలో ట్రాఫిక్ సమయంలో పాదచారులు నడిచేందుకు, రోడ్డు దాటేందుకు కూడా చాలా కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం రద్దీగా ఉండే కీలక ప్రాంతాల్లో స్కైవాక్‌లను ఏర్పాటు చేస్తోంది. విశాలమైన రోడ్లు దాటలేక ఇబ్బంది పడేవారికి.. ట్రాఫిక్ ఉన్న సమయంలో.. పాదచారులు ఈ స్కైవాక్‌లను ఉపయోగించి.. సులువుగా గమ్యాన్ని చేరుకోవచ్చు.ఇప్పటికే నగరంలోని ప్రధాన కూడళ్లు, కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్కైవాక్‌లపై నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధించిన



మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సైబరాబాద్‌లోని రాయదుర్గ్-టీ హబ్ వద్ద కొత్త స్కైవాక్ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. స్కైవాక్ రెడీ.. ఆ రూట్‌లో ట్రాఫిక్ సమస్యలకు చెక్.. దూసుకెళ్లిపోవచ్చు హైదరాబాద్‌లోని రద్దీగా ఉండే ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ సమస్యలు, పాదచారుల భద్రత, మరింత సౌకర్యంగా నడిచి వెళ్లడం కోసం ఈ స్కైవాక్‌ను నిర్మించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. దీనికి సంబంధించి పోలీస్, ట్రాఫిక్ ఉన్నతాధికారులతో సోమవారం (ఫిబ్రవరి 2) రోజున సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం రమేష్.. క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించారు.హైదరాబాద్‌లో కొత్త స్కైవాక్.. అధునాతన లిఫ్టులు, ఎస్కలేటర్లతో.. ఈ ప్రాంతంలోనే..!ఈ స్కైవాక్.. రాయదుర్గ్ నుంచి ప్రారంభమై మెట్రో స్టేషన్, ఐకియా ఫ్లైఓవర్, ఐటీసీఎల్ జంక్షన్ మీదుగా టీ-హబ్ వరకు నిర్మించనున్నారు. మెట్రో ప్రయాణికులు, ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, నగరవాసులతో కిక్కిరిసిపోయి ఉండే ట్రాఫిక్, పాదచారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని.. ఈ స్కైవాక్ ప్రాజెక్టును అధికారులు ప్రతిపాదించారు.ఈ స్కైవాక్ నిర్మాణంతో దాదాపు 30 శాతం ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని అధికారులు ప్రణాళికలు వేశారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సహాయంతో ఈ స్కైవాక్ ప్రతిపాదనను అధికారులు రూపొందించారు. ఈ స్కైవాక్ ఫేజ్-1లో భాగంగా 500 మీటర్ల మేర నిర్మించనున్నారు. ఇక టీ-హబ్, మైండ్ స్పేస్ సీ-గేట్‌ను కలుపుతూ 400 మీటర్ల అండర్‌పాస్ నిర్మించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఖర్చులపై నిశిత నిఘా

హనుమకొండ, ఫిబ్రవరి 2 : మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లపై అభ్యంతరాల పరిశీలన, పరిష్కారం సోమవారం జరిగింది. మంగళవారం ఉపసంహరణలకు చివరి తేదీ. నేడు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. పోలింగ్ తేదీ ఈనెల 11న(మంగళవారం) నుంచి ఎన్నికల ప్రచారంపై అభ్యర్థులు చేసే ఖర్చు లెక్కింపు అధికారికంగా అమలులోకి వస్తుంది. ఎన్నికల ప్రచారానికి గడువు వారం రోజులే. అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఖర్చు పరిమితి, ఎన్నికల అధికారుల లెక్కింపు ఎలా ఉంటుందో చూద్దాం.ఖర్చు పరిమితిపార్టీ అభ్యర్థి అయినా, స్వతంత్ర అభ్యర్థి అయినా ఇద్దరికీ ఖర్చు పరిమితి ఒకేలా ఉంటుంది. నగర పంచాయతీలకు రూ.2లక్షలు, గ్రేడ్3 మున్సిపాలిటీలకు రూ.3లక్షల వరకు, గ్రేడ్ 2 మున్సిపాలిటీలకు




రూ.4లక్షల వరకు, గ్రేడ్1 మున్సిపాలిటీలకు రూ.5లక్షల వరకు అభ్యర్థులు ఖర్చు చేయవచ్చు.వీటిని ఖర్చు కింద లెక్కిస్తారు.ఫ్లెక్సీలు, బ్యానర్లు, వాహనాల అద్దె, మైక్ లేదా డీజే, సభలు, సమావేశాల నిర్వహణ, సో షల్ మీడియా ప్రచారం, కార్యకర్తలకు భోజనాలు, తాగునీరుపై పెట్టిన వ్యయాలన్నిటినీ ఎన్నికల ఖర్చు కిందే లెక్కిస్తారు. పార్టీ చేసిన ఖర్చు కూడా అభ్యర్థి ఖర్చుగానే పరిగణిస్తారు. ప్రతీ అభ్యర్థి తప్పనిసరిగా ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ నిర్వహించాలి. ఎన్నికల అధికారికి మధ్యలో, ఎన్నికల తర్వాత 30 రోజులలోపు రిజిస్టర్ తప్పక చూపించాలి.పరిమితి మించితే.ఖర్చుల పరిమితి మించితే ఎన్నిక రద్దయ్యే ప్రమాదం ఉంది. అనర్హత వేసే, భవిష్యత్తు ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించే అవకాశం ఉంది. ఎన్నికల ఖర్చు విషయంలో పార్టీ అభ్యర్థికి ప్రత్యేక సడలింపు అంటూ ఏమీ ఉండదు. స్వతంత్ర అభ్యర్థికీ అదే పరిమితి వర్తిస్తుంది. అభ్యర్థుల ఖర్చులపై అధికారులు గట్టి నిఘా వేసి ఉంచుతారు. ప్రతీ రూపాయి లెక్కిస్తారు. అయితే అభ్యర్థి అనుమతితో లేదా ఆదేశంతో జరిగిన ప్రతీ ఖర్చు కచ్చితంగా లెక్కలోకి వస్తుంది. పార్టీ చేసింది అన్న కారణం చెప్పి తప్పించుకోలేరు.

# ఉద్యోగాలపై త్వరలో సీఎం భారీ ప్రకటన: కాంగ్రెస్ ఎమ్మెల్సీ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 03: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించి.. కాంగ్రెస్ పార్టీని గెలిపించింది నిరుద్యోగులేనని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కొలువుల పండగ ఎలా జరిగిందో తెలంగాణ యువతకి తెలుసునన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు ఎందుకు ఇచ్చామంటే యువతకి భరోసా కల్పించేందుకేనని వివరించారు. నోటిఫికేషన్స్ ఇస్తే కొలువు వస్తుందనే భరోసా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుద్యోగులకు కల్పించామని చెప్పారు. మంగళవారం నాడు నాంపల్లిలోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేటీఆర్ 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలను అంగట్లో సరకులు అమ్మినట్టు



అమ్మారని విమర్శించారు.10 ఏళ్లలో నిరుద్యోగులను బాధపెట్టిన బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు సానుభూతి చూపిస్తున్నారంటూ ఆ పార్టీ నాయకులపై మండిపడ్డారు బల్మూరి వెంకట్. వాళ్లకి చిత్తశుద్ధి ఉంటే 10 ఏళ్లలో అమ్ముకున్న ఉద్యోగాలపై స్పష్టత ఇవ్వాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్రం.. కేసీఆర్, కేటీఆర్ గడీ కాదన్నారు. తాజాగా టీజీపీఎస్సీ వన్ టైమ్ పాస్ వర్డ్ రిజిస్ట్రార్లు ప్రాసెస్ చేస్తుందని వివరించారు. పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ చేస్తామంటూ.. ఇప్పుడు ఎవరిని రెచ్చగొట్టటానికి ప్రయత్నం చేస్తున్నారంటూ కేటీఆర్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్సీ సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగాలపై సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే భారీ ప్రకటన చేస్తారని చెప్పారు. తప్పుడు ప్రచారాలను నమ్మకండంటూ యువతకు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హితవు పలికారు

# జాబితాలు విడుదల చేసిన కాంగ్రెస్, బీజేపీ

**- అభ్యర్థులకు సమాచారం అందించిన బీఆర్ఎస్**




కరీంనగర్: మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు బీఫారం అందించేందుకు మంగళవారం వరకు గడువు ఉంది. దీంతో ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను ఖరారు చేశాయి. కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ, కాంగ్రెస్ తమ అభ్యర్థుల జాబితాలను విడుదల చేశాయి. బీఆర్ఎస్ తమ అభ్యర్థులకు సమాచారం అందించిందని తెలిసింది.ఇక ప్రచారంపై దృష్టి కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ రెండు విడతలుగా సమావేశమై అభ్యర్థుల విషయమై చర్చించి పార్టీ రాష్ట్ర నాయకత్వానికి జాబితాను అప్పగించింది. సోమవారం రాత్రి జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అభ్యర్థుల జాబితాకు ఆమోదం తెలిపారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు కావడంతో ఇక ప్రచారంపై అన్ని పార్టీలు దృష్టి పెట్టనున్నాయి.బీఆర్ఎస్ అభ్యర్థుల ఎంపిక విషయంలో స్థానిక శాసనసభ్యుడు గంగుల కమలాకర్ అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. జిల్లా ఇన్‌చార్జిగా మాజీ ఎంపీ బి. వినోద్‌కుమార్ వ్యవహారాలు పర్యవేక్షిస్తున్నారు. పార్టీలో ఒక్కో స్థానంలో ఇద్దరు, ముగ్గురు చొప్పున నామినేషన్లు వేయగా అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించకుండా నామినేషన్లను వేసిన వారిని పిలిపించి అభ్యర్థి ఎవరో చెబుతూ మిగతా వారిని ఉపసంహరణ కోసం బుజ్జగిస్తున్నారు. ఎంపిక చేసిన వారికి బీఫారం ఇచ్చినట్లు తెలిసింది.ఎంఐఎం పార్టీ కార్పొరేషన్ పరిధిలో బలమైన శక్తిగా ఉంది. ఆ పార్టీ ఇప్పటికే నలుగురు అభ్యర్థులను ఎంపిక చేసి బీఫారాలు అందజేసింది. మిగతావారి వివరాలను మంగళవారం వెల్లడించే అవకాశముంది.బీజేపీ తన అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించింది. జిల్లా నుంచి త్రిసభ్య కమిటీ పార్టీ నిర్వహించిన సర్వేల ఆధారంగా 66 మంది అభ్యర్థుల జాబితాను రూపొందించింది. ఈ జాబితాను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఖరారు చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రచారానికి సోమవారం శ్రీకారం చుట్టారు.

# ప్రాణాలతో చెలగాటం వద్దు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వార్నింగ్




హైదరాబాద్ : సోషల్ మీడియాలో పాప్యులారిటీ కోసం పాకులాడుతున్న నేటి యువత ప్రాణాలతో చెలగాట మాడుతున్నామనే విషయాన్ని కూడా గుర్తించలేకపోతోంది. ఇందుకు ఎన్నో ఉదాహరణలు నెట్టింట కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. అయితే మూర్ఖత్వానికి పరాకాష్టగా నిలిచిన ఓ యువకుడి వీడియోను హైదరాబాద్ సీపీ సజ్జనార్ తాజాగా నెట్టింట పంచుకున్నారు. ఇలాంటి పనులు చేసి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హెచ్చరించారు.వీడియోలో కనిపించిన దాని ప్రకారం, రైలు వచ్చే ముందు ఓ యువకుడు పట్టాలపై నిలబడ్డాడు. సరిగ్గా రైలు వస్తోందనంగా అతడు పట్టాల మధ్యలో బోర్లా పడుకున్నాడు. రైలు తనకు తగలకుండా కింద పడుకుని అత్యంత ప్రమాదకరంగా స్టంట్ చేశాడు. అదృష్టవశాత్తూ పట్టాల మధ్య ఉన్న అతడికి తగలకుండానే రైలు పైనుంచి వెళ్లిపోయింది. ఆ తరువాత మెల్లగా లేచిన అతడు ఏదో ఘనకార్యం చేసినట్టు చేతులను పైకి లేపి గట్టిగా అరిచాడు. ఇక అక్కడే ఉన్న అతడి స్నేహితులు కూడా అరపులు, కేకలతో యువకుడిని ప్రోత్సహించారు.ఈ వీడియోను షేర్ చేసిన సీపీ సజ్జనార్ వైరల్ మోజులో పడి కొట్టుకుపోతున్న యువతను ప్రమాదాలను కొనితెచ్చుకోవద్దని హెచ్చరించారు. వైరల్ పిచ్చితో ఇలాంటి పనులు చేయడం సాహసం అనిపించుకోదని హితవు పలికారు. ఇది మూర్ఖత్వానికి పరాకాష్ట అని తేల్చి చెప్పారు. ఒక్క సెకెను తేడా జరిగినా ప్రాణాలు గాల్లో కలిసిపోతాయని గట్టి వార్నింగ్ ఇచ్చారు.ఇక వీడియోపై జనాలు కూడా పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. కట్టుతప్పుతున్న యువతకు చట్టప్రకారం గట్టిగా బుద్ధి చెబితే ఇలాంటి ఉదంతాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు.

# ఎన్నికల కోడ్‌ను గాలికొదిలేసి




మక్తల్, ఫిబ్రవరి 03 : మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా అభ్యర్థులు బీ ఫామ్స్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేస్తున్న క్రమంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ పోటాపోటీగా నినాదాలు చేశారు. ఈ సంఘటన మంగళవారం మక్తల్ మున్సిపల్ కార్యాలయం ముందు చోటుచేసుకుంది.వివరాలలోకి వెళ్తే.. మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఉదయం మక్తల్ మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీలకు చెందిన 16 వార్డులలో ఎన్నికల బరిలో నిలిచినటువంటి, అభ్యర్థులు బీ ఫామ్స్ అందజేయడం కోసం మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. బీ ఫామ్స్ అందజేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కార్యాలయం ముందే కాంగ్రెస్ నినాదాలు చేస్తూ కోడ్‌ను ఉల్లంఘించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల తరహాలోనే బీజేపీకి చెందిన నాయకులు, ఎన్నికల పోటీల్లో నిలిచినటువంటి అభ్యర్థులు సైతం బీజేపీ నినాదాలు చేస్తూ భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా.రెండు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, తమ పార్టీ అభ్యర్థులతోపాటు మున్సిపల్ కార్యాలయం ముందు భారీ ఎత్తున రాజకీయ పార్టీ నినాదాలు చేస్తుంటే, వారిని నివారించాల్సిన మున్సిపల్ ఎన్నికల కార్యాలయ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడకపోవడం, తీవ్ర విమర్శలకు దారి తీసింది. బీఫామ్ అందజేయడానికి వచ్చిన అభ్యర్థితోపాటు, ఒకరిని అనుమతించాల్సి ఉండగా, ఇవేవీ పట్టించుకోకుండా ఒక్కసారిగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్యాలయంలోకి వచ్చి, అభ్యర్థుల వెంబడి

# కేతావత్ మధు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ లలిత




సంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి ఫిబ్రవరి 3 న్యూస్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జర్నలిస్ట్ లావుడియా పల్లవి రాజు నాయక ఈరోజు శంకర్పల్లి లలిత హాస్పిటల్ లో కేతావత్ మధు కు డాక్టర్ లలిత శ్రీనివాస్ నాయక్ ఘనంగా జన్మదిన వేడుకలు జరపడం జరిగింది నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దేవుని ఆశీస్సులు మీ కు మీ కుటుంబ నీకి ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లావుడియా పల్లవి రాజు నాయక్ కేతావత్ కమల, మాధవి సందీప్ సంతోష్ మరియు డాక్టర్, స్టాప్, నర్స్, మేనేజ్మెంట్, బంధుమిత్రులు, హాస్పటల్ సిబ్బందులు మొదలైన వారు జన్మదిన శుభాకాంక్షలు మధు గారికి తెలిపారు

మన మహతి న్యూస్

బుధవారం,
ఫిబ్రవరి 04, 2026

manamahatinews.com

# అజిత్ పవార్ మరణం ప్రైవేట్ జెట్ కంపెనీకి షాక్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) దర్యాప్తును ముమ్మరం చేసింది. వీఎస్ఆర్ వెంచర్స్‌పై స్పెషల్ ఆడిట్‌కు ఆదేశించింది. ఫిబ్రవరి 15వ తేదీలోగా ఆడిట్ పూర్తి చేసే అవకాశం కనిపిస్తోంది. ఆడిట్‌లో భాగంగా వీఎస్ఆర్ కంపెనీకి చెందిన బ్యాలెన్స్ షీట్స్, లాగ్ బుక్స్‌ను అధికారులు చెక్ చేయనున్నారు. ఈ చెకింగ్స్ ద్వారా ప్రమాదానికి గురైన విమానానికి సంబంధించిన మెయిన్‌టెన్స్ వివరాలు తెలుసుకోనున్నారు. ప్రోటోకాల్ ప్రకారం లాగ్ బుక్ ఫిల్ చేస్తున్నారా? లేదా గుర్తించనున్నారు. మరో వైపు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) కూడా ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తోంది.కాగా, అజిత్ పవార్ లియర్‌జెట్ 45ఎ= విమానంలో ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యారు. ఈ లియర్‌జెట్ 45ఎ= విమానం వీఎస్ఆర్ ప్రైవేట్



లిమిటెడ్‌కు చెందినది. విమానాలను అద్దెకు ఇచ్చే అతి పెద్ద సంస్థలలో వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా ఒకటి. ప్రమాదం జరిగిన తర్వాత సంస్థ యజమాని వీకే సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. 'నా దగ్గర ఉన్న విమానాలు అన్నీ చాలా మంచి కండీషన్‌లో ఉన్నాయి. అలాంటి వాటిని ఎందుకు నిలిపివేస్తాను. లియర్‌జెట్ విమానాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుంది. అలాంటి వాటిని నేను కచ్చితంగా నిలిపివేయను' అని స్పష్టం చేశారు.ఇంతకీ ఏం జరిగిందంటే..అజిత్ అనంతరావు పవార్ జనవరి 28వ తేదీన బారామతిలో జరిగే ఓ కార్యక్రమానికి వీఎస్ఆర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన లియర్‌జెట్ 45ఎ= విమానంలో బయలుదేరారు. బారామతి ఎయిర్‌పోర్టు వద్ద విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ల్యాండ్ కావాల్సిన విమానం మళ్లీ గాల్లోకి లేచింది. ఉదయం 8.45 గంటల సమయంలో నేలపై పడి పేలిపోయింది. అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు ఈ ప్రమాదంలో చనిపోయారు.

# అమెరికాతో ట్రేడ్ డీల్‌పై సుమోటో ప్రకటనకు కేంద్రం హామీ

**న్యూఢిల్లీ:** భారత్-అమెరికా మధ్య ట్రేడ్ డీల్‌పై కేంద్రం సుమోటో ప్రకటన చేస్తుందని కేంద్ర మంత్రి జేపీ నడ్డా (జ్రీ చ్ఛీుఽఖ) హామీ ఇచ్చారు. దీనిపై సభలో చర్చకూ తాము సిద్ధమేనని తెలిపారు. వ్యవసాయ రంగం గురించి, రష్యా నుంచి చమురు కొనుగోలును నిలిపివేసే అంశాలపై ప్రతిపక్ష ఎంపీలు రాజ్యసభలో మంగళవారం నాడు ఆందోళన వ్యక్తం చేశారు. ట్రేడ్ డీల్ వివరాలు వెల్లడించాలని నినాదాలు చేశారు. దీంతో సుమోటా ప్రకటనకు ప్రభుత్వం సిద్ధమేనని నడ్డా సమాధానం ఇచ్చారు.'సుంకాలపై అమెరికా అధ్యక్షుడు సోమవారం రాత్రి ట్వీట్ చేశారు. ప్రధానమంత్రి మోదీని తన నిజమైన మిత్రుడిగా పేర్కొన్నారు. ఆ తర్వాత ట్రేడ్ డీల్‌పై అమెరికా అధ్యక్షుడికి కృతజ్ఞతలు చెబుతూ మోదీ ట్వీట్ చేశారు. ఈ ట్రేడ్ డీల్‌పై ప్రభుత్వం సుమోటో ప్రకటన చేస్తుంది. దానిపై చర్చ కూడా జరుపుతుంది' అని నడ్డా తెలిపారు. సమగ్రమైన ప్రకటన



చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పుడు కాంగ్రెస్, ఇండి కూటమి వైఖరి బాగోలేదని తప్పుపట్టారు. ప్రజాస్వామ్యాన్ని బెదిరించేలా వారి వైఖరి ఉందని, కాంగ్రెస్ బాధ్యత లేకుండా వ్యవహరిస్తోందన్నారు. వారి మాటల్లో అసహనం కనిపిస్తోందని విమర్శించారు.కౌగిలింతల దౌత్యం: జైరామ్ రమేష్‌దీనికి ముందు కాంగ్రెస్ ఎంపీ రణ్‌దీప్ సుర్జేవాలా మీడియాతో మాట్లాడుతూ.. భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌తో రైతులను ప్రభుత్వం వంచించిందని ఆరోపించారు. దీనిపై రాజ్యసభలో తమ నేతలు నిరసన తెలియజేస్తారని చెప్పారు. జైరామ్ రమేష్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దౌత్యాన్ని 'కౌగిలింతల దౌత్యం'గా అభివర్ణించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్-పాక్ మధ్య ఘర్షణను నిలిపివేసినట్లు పదేపదే ప్రకటించుకున్న అమెరికా అధ్యక్షుడికి మోదీ పూర్తిగా లొంగిపోయారని విమర్శించారు.

# లోక్ సభలో గందరగోళం- రాహుల్ ఆర్మీ మాజీ చీఫ్ పుస్తకంపై వివాదం

**న్యూఢిల్లీ:** భారత్--చైనా సరిహద్దు ఉద్రిక్తతల అంశం మరోసారి లోక్‌సభలో చర్చనీయాంశంగా మారింది. 2020లో లద్దాఖ్‌లో జరిగిన ఘర్షణలు, ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణె రాసిన ఆత్మకథలోని విషయాలపై విపక్ష నేత రాహుల్ గాంధీ ప్రస్తావన చేయడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చెలరేగడంతో సభను కాసేపు వాయిదా వేయాల్సి వచ్చింది. ఆ తర్వాత బుధవారానికి లోక్‌సభ వాయిదా పడింది.దేశ భద్రతకు అత్యంత కీలకం: రాహుల్‌బడ్జెట్ సమావేశాల సందర్భంగా మంగళవారం మాట్లాడిన రాహుల్ గాంధీ, దేశ భద్రత అంశమే తన చర్చకు కారణమని స్పష్టం చేశారు. నరవణె రాసిన ఆత్మకథకు సంబంధించిన ఒక మ్యాగజైన్ కథనాన్ని తాను ధ్రువీకరించానని, అందులో ఉన్న విషయాలు దేశ భద్రతకు అత్యంత కీలకమని పేర్కొన్నారు. చైనా-భారత్ సరిహద్దు పరిస్థితులు, ప్రధానమంత్రి స్పందన వంటి అంశాలపై నిజాలు బయటకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు.నన్నెందుకు ఆపుతున్నారు? రాహుల్“రాష్ట్రపతి ప్రసంగంలో జాతీయ భద్రత ప్రధాన అంశం. చైనా, పాకిస్థాన్‌లతో మన సంబంధాలు దేశ భవిష్యత్తుకు కీలకం.అమెరికా, భారత్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీస్పందించారు. ప్రధాని మోదీ అమ్ముడుపోయినట్లు పేర్కొన్నారు. ట్రంప్ వత్తిడికి మోదీ తలొగ్గినట్లు ఆరోపించారు. పార్లమెంట్ ఆవరణలో రిపోర్టర్లతో రాహుల్ మాట్లాడారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసు వల్ల ప్రధాని మోదీ తీవ్ర వత్తిడిలో ఉన్నట్లు ఆరోపించారు. అదానీపై అమెరికాలో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో కూడా మోదీ ఆందోళనలో ఉన్నట్లు రాహుల్ పేర్కొన్నారు. మోదీజీ భయపడుతున్నారని, నాలుగు నెలలుగా వాణిజ్య ఒప్పందం స్తంభించిందని, కొన్ని కారణాల తప్ప ఏమీ



మారలేదని, నిన్న సాయంత్రం ఒప్పందం కుదుర్చుకున్నారని గాంధీ అన్నారు.నరేంద్ర మోదీపై తీవ్రమైన వత్తిడి ఉన్నట్లు రాహుల్ తెలిపారు. మోదీ ఇమేజ్‌కు చెందిన బెలూన్ వేల కోట్లతో తయారైందని, అది ఏ క్షణమైనా పేలుతుందని ప్రతిపక్ష నేత అన్నారు. మన ప్రధాని అమెరికా వత్తిడికి తలొగ్గారని, భారత దేశ ప్రజలు దీని గురించి ఆలోచించాలని, భారతీయ రైతులు ఆ డీల్ గురించి ఆలోచించాలని, మీ శ్రమ, రక్తం, చమటను మోదీ అమ్మేస్తున్నారని ఆరోపించారు. కేవలం రైతులే కాదు. యావత్ దేశాన్ని అమ్మేశారని, అందుకే తనను సభలో మాట్లాడనివ్వడం లేదని రాహుల్ అన్నారు అలాంటి సందర్భంలో జరిగిన ఘటనలపై మాట్లాడకుండా నన్నెందుకు ఆపుతున్నారు?” అని రాహుల్ ప్రశ్నించారు. లద్దాఖ్‌లో జరిగిన ఘర్షణల్లో మన సైనికులు ప్రాణాలు కోల్పోయారని, ఆ విషయంలో ప్రభుత్వం చర్చకు ఎందుకు వెనకడుగేస్తోందని ఆయన నిలదీశారు. అంతేకాదు, ఆర్మీ మాజీ చీఫ్ పుస్తకం ఎందుకు ఇప్పటివరకు ప్రచురించలేదో కూడా ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంశంపై మళ్లీ మాట్లాడడం ఇది కరెక్ట్ కాదు: రిజిజు అయితే రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు ఎన్డీఏ ఎంపీలు, కేంద్ర మంత్రులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. సభా నియమాలను అతిక్రమించి ప్రచురించని పుస్తకంలోని విషయాలను ప్రస్తావించడం సరికాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. స్పీకర్ ఇప్పటికే ఆ విషయంపై సోమవారం మాట్లాడారని, అదే అంశాన్ని మళ్లీ తీసుకురావడం అనుచితమని తెలిపారు.మనోబలాన్ని దెబ్బతీసేలా రాహుల్ వ్యాఖ్యలుదయచేసి ఆ అంశాన్ని తప్పించి ప్రసంగం కొనసాగించండి” అని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సాయుధ దళాల మనోబలాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని కూడా ఆయన ఆరోపించారు.ఇదిలా ఉంటే, కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ మంత్రి వ్యాఖ్యలను ఖండించారు. కిరణ్ రిజిజు సభను తప్పుదారి పట్టిస్తున్నారని, విపక్ష నేత మాట్లాడే హక్కును అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దీంతో అధికార- విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. సభను నడిపిస్తున్న చైర్‌పర్సన్ కృష్ణప్రసాద్ తెన్నేటి పలుమార్లు సభ్యులను శాంతించాలని కోరినా ఫలితం లేకపోవడంతో సభను వాయిదా వేశారు. ముందురోజు కూడా ఇదే అంశంపై లోక్‌సభలో పలుమార్లు అంతరాయాలు ఏర్పడిన విషయం తెలిసిందే.

# రష్యా నుంచి చమురు కొనుగోళ్లు తగ్గిస్తామని భారత్ హామీ- అందుకే ట్రేడ్ డీల్ కుదిరింది: అమెరికా!

**అమెరికా :** ఎట్టకేలకు భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరి ంది. దీనిపై అటు అమెరికా, ఇటు ఆసియా రాజకీయ, వాణిజ్య వ్యవహారాల పరిశీలకులు, ప్రజా ప్రతినిధులు కీలకమైన విశ్లేష ణలు చేశారు. ఈ డీల్‌కు దారితీసిన పరిస్థితులు, కారణాలను వారు లోతుగా విశ్లేషించారు. రష్యా నుంచి ఆయిల్ కొనే దేశాల పై 500 శాతం సుంకాలను బాదాలనే వివాదాస్పద బిల్లును ప్రతిపాదించిన అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహమ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గిస్తామనే స్పష్టమైన హామీని భారత్ ఇవ్వబట్టే, ట్రేడ్ డీల్‌కు ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ పచ్చజెండా ఊపారని ఆయన అన్నారు. ఉక్రెయిన్‌పై ఎడతెరిపి లేని దాడులు చేస్తున్న రష్యాకు అతిపెద్ద ఆదాయ వనరుగా మారిన భారత్ లాంటి కస్టమర్‌ను దూరం చేయడంలో ట్రంప్ సఫలం అయ్యారన్నారు.మొత్తం మీద భారత్‌తో ట్రేడ్ డీల్, రష్యా - ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే విషయాల్లో ట్రంప్ ప్లాన్ సక్సెస్ అయిందని గ్రాహమ్ కొనియాడారు. ఈమేరకు ఎక్స్ వేదికగా ఆయన ఒక ట్వీట్ చేశారు. అమెరికా ప్రెసిడెంట్ భారీ సుంకాలను ప్రకటించినా, భారత్ చాలా సంయమనంతో వ్యవహరించిందని కొనియాడారు. ఈ విషయంలో భారత్‌ను ఇతర దేశాలు అనుసరించొచ్చన్నారు. భారత్ తన ప్రవర్తనా విధానంతో సుంకాల తగ్గింపు కంటే ఎక్కువగా మంచిపేరును సంపాదించిందని లిండ్సే గ్రాహమ్ కితాబిచ్చారు. రష్యా నుంచి చమురును కొంటున్న మిగతా పెద్ద దేశాలు రాబోయే రోజుల్లో భారత్‌ను అనుసరిస్తాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. వాణిజ్యపరమైన ఒత్తిడి పెరిగితేనే ఉక్రెయిన్‌తో శాంతి చర్చలకు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రాధాన్యం ఇస్తారన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గిస్తామని ఇప్పుడు భారత్ తీసుకున్న నిర్ణయం అనేది ఆ దిశగా పడిన కీలక ముందడుగు లాంటిదన్నారు.చైనాను ఎదుర్కొనేందుకు భారత్ సహాయం అవసరం“భారత్‌తో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నందుకు ప్రెసిడెంట్ ట్రంప్?నకు అభినందనలు.



అమెరికాకు అత్యంత ఆప్తదేశం భారత్. దానితో వాణిజ్య అవరోధాలు తొలగినందుకు సంతోషంగా ఉంది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనాను ఎదుర్కొనేందుకు అమెరికాకు భారత్ సహాయం అవసరం. కొత్త డీల్‌లో భాగంగా అమెరికా చమురును భారత్ కొంటుంది. రష్యాతో చమురు అనుబంధాన్ని తగ్గిస్తుంది. దీనివల్ల ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధాన్ని ఆపొచ్చు” అని పేర్కొంటూ అమెరికా సెనెట్ విదేశీ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ జిమ్ రిష్ ట్వీట్ చేశారు.ఈ డీల్ అమెరికా రైతులకు కలిసొస్తుంది!“ఇకపై భారత్‌కు మరిన్ని వ్యవసాయ ఉత్పత్తులను అమెరికా రైతులు ఎగుమతి చేయొచ్చు. అతిపెద్ద భారత మార్కెట్ వల్ల గ్రామీణ అమెరికాకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది. జనాభా పెరుగుతుండటం అనే అంశం భారత మార్కెట్‌ను మరింత ఆకర్షణీయంగా మారుస్తోంది. కొత్తగా కుదిరిన ట్రేడ్ డీల్ అమెరికాకు ప్రయోజనకరం. ప్రత్యేకించి మా వ్యవసాయ రంగానికి కలిసొస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో భారత్‌తో ట్రేడ్ చేసి 1.3 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటును అమెరికా ఎదుర్కొంది. ఇకపై ఈ లోటు తగ్గుతుంది” అని అమెరికా వ్యవసాయ శాఖ మంత్రి బ్రూక్ రోలిన్స్ పేర్కొన్నారు.ట్రంప్ 'డీల్ మేకర్ ఇన్ చీఫ్'“భారత్‌తో అమెరికా ట్రేడ్ డీల్ కుదరడం సంతోషకరం. ఇందుకోసం ప్రెసిడెంట్ ట్రంప్‌ను 'డీల్ మేకర్ ఇన్ చీఫ్' అని పిలవొచ్చు. చమురు డీల్స్ ద్వారా అమెరికాపై సిరుల వర్షాన్ని ట్రంప్ కురిపిస్తున్నారు. దేశానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయి. భారత్‌తో ఇంధన దౌత్యాన్ని నెరపడంలో ట్రంప్ సక్సెస్ అయ్యారు. అంతర్జాతీయ సంబంధాలు ఈ విధంగా బలోపేతం అయితేనే అమెరికా వికసిస్తుంది” అని అమెరికా హోం, ఇంధన వ్యవహారాల శాఖల మంత్రి డౌగ్ బుర్గమ్ తెలిపారు.ట్రేడ్ డీల్ చర్చల్లో భారత్ వ్యూహం భేష్“ట్రేడ్ డీల్‌పై అమెరికాతో చర్చలు జరిపే క్రమంలో భారత్ వ్యవహరించిన తీరు భేష్. భారత్ చాలా ఓపికగా ఆచితూచి పావులు కదిపింది. ఏ తరుణంలోనూ అమెరికాతో ఉద్రిక్తతలు పెరిగే అవకాశాన్ని ఇవ్వలేదు. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు తమ మార్కెట్‌లోకి ఎంట్రీని ఇవ్వలేమని భారత్ తేల్చి చెప్పింది. కానీ వాణిజ్య లోటుకు తావు ఇవ్వని, ట్రేడ్ డీల్‌ను మాత్రమే కుదుర్చుకుంటామని అమెరికా ప్రభుత్వం వాదించింది. దీంతో ఏటా దాదాపు 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా వ్యవసాయ, టెక్నాలజీ, ఇంధన ఉత్పత్తులను కొనేందుకు భారత్ అంగీకరించింది. వస్తు,సేవల ఎగుమతిపరంగా తనకు అత్యంత ముఖ్యమైన అమెరికా మార్కెట్ కోసం భారత్ వ్యూహాత్మకంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకు ప్రతిగా భారత్‌పై విధించిన 25 శాతం సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తామని అమెరికా ప్రకటించింది” అని అమెరికాకు చెందిన వాణిజ్య వ్యవహారాల అధ్యయన సంస్థ సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ (సీఎస్ఐఎస్)కు చెందిన నిపుణులు రిచర్డ్ రోసో విశ్లేషించారు.ఈ ట్రేడ్ డీల్‌లో ఆ ఇద్దరి పాత్ర కీలకం!“భారత్-అమెరికా ట్రేడ్ డీల్ జరగడంలో ఇద్దరు వ్యక్తులు ప్రధాన పాత్ర పోషించారు. వారిలో ఒకరు అమెరికా రాయబారి సెర్జియో గోర్, మరొకరు భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా. ప్రెసిడెంట్ ట్రంప్‌తో నేరుగా మాట్లాడే చనువు కలిగిన వ్యక్తి సెర్జియో గోర్. అందుకే ఈ డీల్ ఖరారు కాగలిగింది. ఈ ట్రేడ్ డీల్ ఫలితంగా , అమెరికా సంబంధాలు మళ్లీ గాడినపడతాయి.

# లోక్‌సభలో చైర్‌పై పేపర్లు విసిరేసిన 8 మంది ఎంపీల సస్పెన్షన్



**న్యూఢిల్లీ:** లోక్‌సభలో 8 మంది ఎంపీలను సస్పెండ్ చేశారు. పేపర్లు చింపి చైర్‌పై విసిరేసిన ఘటనలో ఈ చర్య తీసుకున్నారు. చైర్‌లో దిలీప్ సైకియా ఉన్న సమయంలో ప్రతిపక్ష కాంగ్రెస్ ఎంపీలు తమకు మైక్ ఇవ్వడం లేదని ఆరోపిస్తూ పేపర్లను చింపి విసిరేశారు. సస్పెండ్ అయిన వారిలో మానికం ఠాగూర్, గురీత్ ఓజ్లా, రాజా వారింగ్, ఎబి ఈడెన్, కిరణ్ రెడ్డి, వెంకట్ రామన్ ఉన్నారు. చైర్‌పై పేపర్లు విసిరేయడాన్ని స్పీకర్ ఖండించారు. పార్లమెంటరీ హుందాతనాన్ని ఉల్లంఘించినట్లు అవుతుందని అన్నారు. బడ్జెట్ సెషన్‌లో ఇలాంటి ఘటనలను ఉపేక్షించలేమన్నారు. 8 మంది ఎంపీలను సస్పెండ్ చేసిన తర్వాత లోక్‌సభను బుధవారానికి వాయిదా వేశారు.పార్లమెంట్‌లో సమస్యలను లేవనెత్తే హక్కు ప్రతిపక్షాలకు ఉందని, సభ అందరిదని, చర్చలు జరగాలని, కానీ సభా వ్యవహారాలను అడ్డుకోవడం సరికాదు అని, నిరసన పేరుతో సభా నిర్వహణను స్తంభింపచేయడం కుదరదని దిలీప్ సైకియా అన్నారు. ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ తప్పుపట్టారు. ప్రతి సభ్యుడిని మాట్లాడే హక్కు ఉందని, వారి ఆందోళనలను వినిపించుకోవాలని ఆమె అన్నారు. ఎంపీలను సస్పెండ్ చేయడం దారుణమన్నారు.

# ఆపరేషన్ సింధూర్ భవిష్యత్తు యుద్ధాల గురించి సైనిక దళాల స్టడీ

**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సింధూర్ యుద్ధ నీతిలో కొత్త పంథాకు తెరలేపింది. టెక్నాలజీ ఆధారంగా యుద్ధం ఎలా చేయాలన్న అనేక విషయాలను ఆ ఆపరేషన్‌లో తెలుసుకున్నారు. అయితే భవిష్యత్తులో జరగబోయే యుద్ధాలను ఎదుర్కొనేందుకు త్రివిధ దళాలకు చెందిన బలగాలు ఇప్పుడు తమ ఆధునిక నైపుణ్యాన్ని పెంచుకునే పనిలో పడ్డాయి. దీనిలో భాగంగానే ఢిల్లీలోని మానెక్‌షా కేంద్రంలో యుద్ధ కోర్సును




ప్రారంభించాయి. యుద్ధ టెక్నాలజీలో వస్తున్న మార్పులు, దానికి అనుగుణంగా ఎలా పటిష్టంగా తయారు కావాలన్న లక్ష్యంతో త్రివిధ దళాలు శిక్షణ మొదలుపెట్టాయి. సుమారు మూడు వారాల పాటు ఆ శిక్షణా కోర్సు జరగనున్నది. యుద్ధాల్లో టెక్నాలజీ ప్రభావం, మూడు దళాల మధ్య సమన్వయం ఎలా కుదుర్చుకోవాలి, స్వదేశీ ఆయుధాల ఉత్పత్తి లాంటి అంశాలపై ఈ స్టడీ జరగనున్నది.రక్షణ పరిశ్రమలు, స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు, డిఫెన్స్ పబ్లిక్ సెక్టార్‌తో పాటు త్రివిధ దళాలకు చెందిన వ్యక్తులు ఈ కోర్సులో పాలుపం చుకుంటున్నారు. త్రివిధ దళాల్లోని మేజర్ ర్యాంకు నుంచి మేజర్ జనరల్స్, జూనియర్ ఆఫీసర్లు తమ టెక్నాలజీ నైపుణ్యాన్ని షేర్ చేసుకోనున్నారు. ఆపరేషనల్ ఎక్స్‌పీరియన్స్‌తో పాటు వ్యూహాత్మక పరిజ్ఞానాన్ని సీనియర్ ఆఫీసర్లు పంచుకోనున్నారు. మిలిటరీ ఆపరేషన్స్‌లో జరిగే డొమెయిన్ స్పెసిఫిక్ వార్‌ఫేర్ గురించి కోర్సులో నేర్చుకోనున్నారు. వార్‌ఫేర్ కోర్సును నిర్వహించడం ఇది మూడోసారి. అయితే ఆపరేషన్ సింధూర్ తర్వాత ఇలాంటి శిక్షణా తరగతుల్ని నిర్వహించడం మొదటి సారి అవుతుంది. ఆపరేషన్ సింధూర్ సమయంలో ఎక్కువ సంఖ్యలో కొత్త టెక్నాలజీకి చెందిన డ్రోన్లను వినియోగించారు. ఇలాంటి వాటి గురించి తాజా కోర్సులో స్టడీ చేయనున్నారు.

# లోక్‌సభలో కాగితాలు చించి విసిరిన విపక్ష సభ్యులు- 8 మంది ఎంపీలు సస్పెండ్

**న్యూఢిల్లీ:** లోక్‌సభలో మరోసారి తీవ్ర గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యుల ఆందోళనలతో సభ కార్యకలాపాలు మంగళవారం పూర్తిగా స్థంభించాయి. స్పీకర్ చైర్‌పై నిరసన వ్యక్తం చేస్తూ కొందరు సభ్యులు కాగితాలు చించి విసరడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆ ఘటనపై కఠినంగా స్పందించిన స్పీకర్ మొత్తం బడ్జెట్ సమావేశాల కాలానికి ఎనిమిది విపక్ష



సభ్యులను సస్పెండ్ చేశారు.మంగళవారం మధ్యాహ్నం పలు సార్లు వాయిదాల అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు సభ మళ్లీ సమావేశమైంది. ఆ సమయంలో చైర్‌లో ఉన్న ఎంపీ దిలీప్ సైకియా సభను ప్రారంభించగానే విపక్ష సభ్యులు నిరసనలు చేపట్టారు. నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లిన కొందరు సభ్యులు పత్రాలు చించి స్పీకర్ వైపు విసరడం కలకలం రేపింది. సభా మర్యాదలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు ఎనిమిది మంది కాంగ్రెస్ సభ్యులను గుర్తించారు. సస్పెండ్ అయిన వారిలో ఎంపీలు హిబీ ఈడెన్, అమరీందర్ సింగ్, రాజా వారింగ్, మాణికం ఠాగూర్, గుర్జీత్ సింగ్, కిరణ్‌కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు. వీరిపై మిగిలిన బడ్జెట్ సమావేశాల కాలానికి సస్పెన్షన్ విధించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. అనంతరం తీవ్ర గందరగోళం కొనసాగడంతో లోక్‌సభ బుధవారానికి వాయిదా పడింది.పార్లమెంట్ వెలుపల నిరసమరోవైపు, ఎంపీల సస్పెన్షన్‌పై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో పార్టీ ఎంపీలు పార్లమెంట్ భవనం వెలుపల నిరసన వ్యక్తం చేశారు. అవన్నీ ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యలని తెలిపారు. విపక్ష స్వరాన్ని అణిచివేస్తున్నారని వారు ఆరోపించారు. సభ్యులను సస్పెండ్ చేయడం అన్యాయమని, వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం

**ముంబై:** మహారాష్ట్ర బీజేపీ నేత, పర్యావరణ శాఖ మంత్రి పంకజ ముండే కు హెలికాప్టర్ ప్రమాదం తప్పింది. మంగళవారంనాడు ఆమె ప్రయాణిస్తున్న హెలికాప్టర్ టేకాఫ్ అవుతుండగా సాంకేతిక లోపం తలెత్తింది. వెంటనే అప్రమత్తమైన పైలట్ విమానం టేకాఫ్‌ను నిలిపివేశారు. దీంతో మంత్రితో పాటు




అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.షెడ్యూల్ ప్రకారం జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం కోసం శంభాజీ నగర్ నుంచి లాతూరుకు మంత్రి పంకజ ముండే హెలికాప్టర్‌లో బయలుదేరారు. అయితే టేకాఫ్ దశలోనే సాంకేతిక లోపాన్ని పైలట్ గుర్తించారు. దీంతో లాతూర్ పర్యటనను మంత్రి వాయిదా వేసుకున్నారు. ఎన్‌సీపీ చీఫ్ అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించిన నేపథ్యంలో తాజా ఘటన మరోసారి రాజకీయ నేతలను ఉలిక్కిపడేలా చేసిందని చెబుతున్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com